ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
గురువారం । 16 । అక్టోబరు । 2025 పేజీలు 5

5



## ధాన్యం కొనుగోలు చేయాలని ధర్నా



పోలీసు ఉద్యోగం బాధ్యత, సేవతో కూడినది. ప్రతి అధికారి .. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో నిబద్ధతతో వ్యవహరించాలి.

ఎస్పీ యం. రాజేశ్ చంద్ర

# పోలీస్ ఉద్యోగం సేవాభావంతో కూడుకున్నది

3



2

క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణుల అభిప్రాయల మేరకే జిల్లా అధ్యక్షుడి ఎంపిక ఉంటుంది. పార్టీ అభివృద్ధికి క్రియాశీలకంగా పనిచేసిన వారికి తగిన గుర్తింపు లభిస్తుంది.

ఏఐసిసి పరిశీలకుడు జిల్లా అబ్జర్వర్ రాజ్ పాల్

# పార్టీశ్రేణుల అభిప్రాయాల మేరకు డీసీసీ అధ్యక్షుడి ఎంపిక

# పార్టీ శ్రేణుల అభిప్రాయాల మేరకే డీసీసీ అధ్యక్షుడి ఎంపిక

ఎల్లారెడ్డి, అక్టోబర్ - 15 (ప్రజా జ్యోతి)
క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణుల అభిప్రాయల మేరకే జిల్లా అధ్యక్షుడి ఎంపిక ఉంటుందని, పార్టీ అభివృద్ధికి క్రియాశీలకంగా పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని ఏఐసిసి పరిశీలకుడు జిల్లా అబ్జర్వర్ రాజ్ పాల్ కరోల అన్నారు. బుధవారం ఎల్లారెడ్డి పట్టణంలోని స్నేహ బంక్వేట్ ఫంక్షన్ హాల్లో జిల్లా డీసీసీ అధ్యక్షుడి ఎన్నికపై అభిప్రాయ సేకరణ స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ముఖ్య నేతలతో పాటు నియోజకవర్గ మండల నాయకులు హాజరయ్యారు. వారందరి నుంచి వ్యక్తిగతంగా లిఖితపూర్వకంగా అభిప్రాయాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామిక విలువలకు పార్టీ పెద్దపీట వేస్తోందన్నారు. అందుకే జిల్లాలో పార్టీని నడిపించే నాయకుడి ఎన్నిక కోసం కార్యకర్తల అభిప్రాయాలను సేకరిస్తున్నామని తెలిపారు. ఇందుకోసం నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహించి కార్యకర్తల అభిప్రాయాలను తెలుసుకుంటున్నమన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే వారిని ప్రజాపాలన భాగస్వాములై సమన్వయకర్తగా పనిచేయగలిగే వారిని ఎన్నుకునే పద్ధతితో కాంగ్రెస్ పద్ధతికి శ్రీకారం చుట్టిందని అన్నారు. కార్యకర్తల అభిప్రాయ సేకరణ ముగిసిన తర్వాత ఆ నివేదికను టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియాగాంధీ రాహుల్ గాంధీ ఇతర ముఖ్య నేతలకు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లికార్జున్, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి, గాంధారి మార్కెట్ కమిటీ చైర్మన్ బండారి పరమేష్, ఎల్లారెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ పద్మ శ్రీకాంత్, ఎల్లారెడ్డి,నాగిరెడ్డిపేట్, లింగంపేట్,గాంధారి, తాడ్వాయి సదాశివ నగర్ మండలాల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థిని ఎంపిక

కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 15. (ప్రజాజ్యోతి)
కామారెడ్డి డిస్ట్రిక్ట్ లెవెల్ వాలీబాల్ సెలక్షన్స్ లో ( పృథ్వీజా) ఆర్.ఆర్ హై స్కూల్ విద్యార్థి స్టేట్ సెలక్షన్ కావడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ నరేందర్ రెడ్డి విద్యార్థి ని అభినందించారు. రానున్న రోజులలో గొప్ప క్రీడాకారులు గా ఎదగాలని ఆకాంక్షించారు. భవిష్యత్తు లో ఉన్నతంగా రాణించాలి కోరారు. ఈ కార్యక్రమంలో సునీల్ రెడ్డి, రామ్ రెడ్డి పాల్గొన్నారు.



## డిసిసి రేసులో మహేందర్ రెడ్డి

రామారెడ్డి అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి)
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియామకం గురించి ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి జిల్లా ఇంచార్జ్ అధిష్టానం నియమించబడిన రాజు పాల్ కు గిరెడ్డి మహేందర్ రెడ్డి కామారెడ్డి జిల్లా డిసిసి నియామకం కొరకు బుధవారం అప్లికేషన్ అందజేయడం జరిగింది.





## పశువులకు గాలికుంటు టీకాలు

### పశువైద్యాధికారి రాంచందర్

రామారెడ్డి అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి)
రామారెడ్డి మండల కేంద్రంలో పాడిపశువులలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించినట్లు మండల పశు వైద్య అధికారి డా.రాంచందర్ తెలిపారు. ఈ కార్యక్రమం బుధవారం నుండి వచ్చే నెల 14వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాలలో నిర్వహిస్తామని తెలిపారు. గాలికుంటు వ్యాధి వైరస్ (సూక్ష్మాతి సూక్ష్మజీవులు) వల్ల వస్తుందని ఈ వ్యాధి ఒక పశువు నుండి ఇంకో పశువుకు గాలి ద్వారానే సోకుతుందని తెలిపారు. ఈ వ్యాధి పాడి రైతులకు తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తుందని, అందువల్ల ఈ వ్యాధి నివారణకు టీకానే మార్గమని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ టీకా అన్ని పాడిపశువులకు ఉచితంగా అందజేయడం జరుగుతుందని, రైతులు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.మండల కేంద్రంలో నిర్వహించిన టీకాల కార్యక్రమంలో 30 గోజాతి మరియు 360 గేదె జాతి పశువులకు టీకాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, వి ఎల్ ఓ. నారాయణ, జేబీవో రమేష్ ,వి ఏ. బాలమని, దశరథ్, హారిక, రవీందర్ రెడ్డి స్వామి, గ్రామానికి చెందిన పాడి రైతులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలుపై అవగాహన

గాంధారి, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి)
గాంధారి మండలంలోని గాంధారి, ఎస్ఎస్నగర్ మండలాల పరిధిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల కమిటీ సభ్యులు, బుక్ కీపర్లు, ట్యాబ్ ఆపరేటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీపీఎం (నాన్ ఫామ్) సాయిలు వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ, ప్రభుత్వ మార్గదర్శకాలు, రైతులకు సకాలంలో చెల్లింపులు జరపడం, ధాన్యం నాణ్యత ప్రమాణాలపై పూర్తి వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెండు మండలాల ఏపీఎంలు, సీసీలు, కమిటీ సభ్యులు, బుక్ కీపర్లు మరియు ట్యాబ్ ఆపరేటర్లు పాల్గొన్నారు. అధికారులు మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలను కాపాడే విధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.

## క్రీడా రంగంలో విద్యార్థులు ప్రతిభ

గాంధారి, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి)
గాంధారి మండల కేంద్రంలోని ఆదర్శ హై స్కూల్ విద్యార్థులు క్రీడా రంగంలో తమ ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. ఇటీవల జరిగిన ఎల్లారెడ్డి జోన్ స్థాయి క్రీడా పోటీలలో విద్యార్థి మహేందర్ వాలీబాల్‌లో, అలాగే ఉషిత, అరవింద్, ప్రకాష్, విజయ్ సింగ్, రూపేశ్వర్, దీప్ సింగ్ కబడ్డీలో అద్భుత ప్రదర్శన కనబరిచి కామారెడ్డి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఇక విద్యార్థి అరవింద్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా తరఫున అద్భుత ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనబోతున్నాడు. ఈ సందర్భంగా ఆదర్శ హై స్కూల్ ప్రిన్సిపాల్ మహేందర్ గౌడ్ మాట్లాడుతూ, “మా విద్యార్థుల క్రీడా ప్రతిభ పట్ల గర్వంగా ఉంది. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాల పేరు నిలబెట్టాలని ఆశిస్తున్నాం” అని తెలిపారు. విద్యార్థుల క్రీడా విజయాలతో పాఠశాల ప్రాంగణంలో ఆనందం నెలకొంది.



## బీసీ రిజర్వేషన్ల సాధనకు రాజ్యాంగ సవరణ తప్పనిసరి

బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి)
తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ మాట్లాడుతూ, “బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించాలంటే రాజ్యాంగ సవరణ తప్పనిసరి” అని తెలిపారు. రాష్ట్ర హైకోర్టు తీర్పు నేపథ్యంలో ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించినా, గత అనుభవాల ప్రకారం భిన్న తీర్పు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. మహారాష్ట్ర, బీహార్, కర్ణాటక, మద్రాస్ హైకోర్టుల తీర్పుల సారాంశాలు మనకు గుణపాఠాలు కావాలన్నారు. తమిళనాడు రిజర్వేషన్లు 9వ షెడ్యూల్‌లో చేర్చినందువల్లే నిలబడ్డాయి. తెలంగాణ బీసీ రిజర్వేషన్లు కూడా 9వ షెడ్యూల్‌లో చేర్చేలా పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ జరగాలి. లోకసభ, రాజ్యసభలలో బిల్లు ఆమోదింపజేసి రాష్ట్రపతి సంతకం తీసుకొస్తేనే 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లులకు సార్థకత దక్కుతుంది” అని నరేందర్ గౌడ్ స్పష్టం చేశారు. ఓబీసీ మేధావుల ఫోరమ్ వ్యవస్థాపక చైర్మన్ ఆళ్ల రామకృష్ణ మాట్లాడుతూ, “విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీలకు న్యాయం కావాలంటే రాజ్యాంగ సవరణే శాశ్వత పరిష్కారం” అన్నారు.



కార్యాచరణ షెడ్యూల్..
అక్టోబర్ 23న రాజ్ భవన్ ముట్టడి. అక్టోబర్ 25న ప్రజా, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం. అక్టోబర్ 26న ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ముందు ప్రదర్శన.
అక్టోబర్ 28న రాష్ట్ర బీజేపీ కార్యాలయం ముట్టడి, కేంద్ర మంత్రుల ఇళ్ల ముట్టడి కార్యక్రమం చేపడతామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీహరి గౌడ్, గిరగాని భిక్షపతి, కడబోయిన మల్లేష్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శులు ఎర్రం సంజీవ, దొంగ్లి శ్రీనివాస్, బీసీ మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్గని శ్యామల ముదిరాజ్, ఉపాధ్యక్షులు పులియగారి సరిత అంబాదాస్, మహిళా కార్యదర్శి జ్యోతి గౌడ్, ప్రతినిధి సంతోషి మాత బీసీ మహిళా సంఘం, రాష్ట్ర నాయకులు కలల్ నర్సింలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు ఉద్యోగం బాధ్యత, సేవతో కూడినది

## ఎస్పీ యం. రాజేశ్ చంద్ర

కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 15. (ప్రజాజ్యోతి)
వార్షిక తనిఖీలలో భాగంగా జిల్లా ఎస్పీ యం. రాజేశ్ చంద్ర, బుధవారం కామారెడ్డి రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సర్కిల్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, కార్యాలయ ఆవరణలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కొత్త రికార్డు రూమును ప్రారంభించి పరిశీలించార తదుపరి సర్కిల్ కార్యాలయ ఆవరణ పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, మరియు దర్యాప్తులో ఉన్న గ్రేవ్ కేసుల ప్రగతిని సమీక్షించారు. ఎలాంటి కేసులు పెండింగ్‌గా ఉండకుండా చర్యలు తీసుకోవాలని, నేరాలు జరిగిన ప్రాంతాలను సర్కిల్ మ్యాప్‌లో స్పష్టంగా నమోదు చేయాలని జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.....పోలీసు ఉద్యోగం బాధ్యత, సేవతో కూడినది. ప్రతి అధికారి తన పరిధిలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో నిబద్ధతతో వ్యవహరించాలి అని అన్నారు. గ్రేవ్ కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేయాలని, అవసరాన్ని బట్టి టెక్నికల్ సపోర్ట్ వినియోగించుకోవాలని,




సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్‌లను తరచూ సందర్శించి కేసుల పురోగతిని సమీక్షిస్తూ ఎస్ హెచ్ ఓ లకు మార్గదర్శకాలు ఇవ్వాలని తెలిపారు. సర్కిల్ పరిధిలోని కేడి, సస్పెక్ట్, రౌడీ షీటర్ల కదలికలను క్రమం తప్పకుండా పరిశీలించి, వారి కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని ఆదేశించారు. ఆస్తి సంబంధిత నేరాలు చోటుచేసుకునే ప్రాంతాలను “క్రైమ్ హాట్ స్పాట్స్” గా గుర్తించి నిఘా బలపరచాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాలను “బ్లాక్ స్పాట్స్” గా గుర్తించి, ర్యాంబుల్ స్ట్రిప్స్, ఇసుక డ్రమ్ములు, సూచిక బోర్డులు, సీసీ కెమెరాలు వంటి ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నేరాల నిరోధకతకు, అలాగే జరిగిన నేరాల ఛేదనకు సీసీ కెమెరాల వినియోగాన్ని విస్తృతంగా వినియోగించుకోవాలని అన్నారు. డయల్ 100 కాల్ అందిన వెంటనే సంఘటనా స్థలానికి తక్షణం చేరుకుని సమస్యను పరిష్కరించేలా పోలీస్ స్టేషన్ సిబ్బంది స్పందన వేగాన్ని పెంచాలని, బ్లూకోల్ట్స్ మరియు పెట్రోల్ వాహనాలు 24%ఇ%7 గస్తీ నిర్వహించేలా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ సి.ఐ. రామన్ కి సూచించారు. చివరగా, సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్‌లను తరచూ తనిఖీ చేస్తూ, సిబ్బంది పనితీరును పర్యవేక్షిస్తూ ప్రజలకు మరింత సత్వర సేవలు అందించే దిశగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలో సర్కిల్ ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా ఫ్రెషర్స్ డే



సదాశివనగర్ అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి)
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి (మర్కల్ )నందు ఫ్రెషర్స్ డే సెలెబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.శోభారాణి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా ప్రథమ సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన మిస్ ఫ్రెషర్స్ కాంపిటీషన్ లో మిస్ ఫ్రెషర్ గా డి. రిషిక, మిస్ టాలెంట్ గా టి.అరుణ, మిస్ స్టైలిష్ గా ఎం.శిరీష గెలుపొందారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ మీనా, కల్చరల్ కమిటీ కో ఆర్డినేటర్ గాయత్రి రమ్య, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు .

## హుండీల లెక్కింపు

కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 15. (ప్రజాజ్యోతి)
మాచరెడ్డి మండల కేంద్రం
చుక్కాపూర్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం లో విజయ రామారావు సహాయ కమిషనర్ దేవాదాయ శాఖ నిజామాబాద్ పర్యవేక్షణలో శనిగరం కమలాకర్ రెడ్డి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో 9 హుండీలను సుమారు 70 రోజులలో విప్పగా రూపాయలు 336278/- వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ప్రభు రాంచంద్రం తెలిపారు. ఇందులో రూపాయలు రూపాయలు.284940/- మరియు నాణెములు 51338/- మొత్తం రూపాయలు 336278/- వచ్చినట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఈవో ప్రభురాం చంద్రం చైర్మన్ కమలాకర్ రెడ్డి ఆలయ అర్చకులు సిబ్బంది చుక్కాపూర్ గ్రామ మహిళా సేవా సమితి సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.



## ఆర్థిక సాయం

బీబీపేట మండల్ ప్రజా జ్యోతి అక్టోబర్ 15
బీబీపేట మండలంలో గల తుజాల్పూర్ గ్రామానికి చెందిన వాసవి క్లబ్ బిబిపేట సభ్యుడు శ్రీ పప్పుల శంకర్ అనారోగ్యంతో మరణించగా బీబీపేట మండల వాసవి సొసైటీ నుండి పదివేల రూపాయలు మరియు అంతర్జాతీయ వాసవి క్లబ్ నుండి అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ ఆదేశానుసారం జిల్లా గవర్నర్ శ్రీమతి గట్టు రాణి వాసవి క్లబ్ బిబిపేట సభ్యుల సమక్షంలో 25 వేల రూపాయలు చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు “మహా ప్రస్థానం” కార్యక్రమంలో భాగంగా ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వాసవి క్లబ్ అంతర్జాతీయ కమిటీ సభ్యులు భాషెట్టి నాగేశ్వర్, ఉప్పల సాయికుమార్, తొడుపునూరి నాగభూషణం మరియు వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ స్ట్రీట్ లైట్ వర్కర్ కు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తీవ్ర గాయాలు..

బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి అక్టోబర్ 15
బీబీపేట మండల కేంద్రంలో గల గ్రామపంచాయతీ స్ట్రీట్ లైట్ వర్కర్, కొంగరి చంద్రం. ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో తీవ్ర గాయాలయ్యాయి. దీపావళి పండుగ సందర్భంగా పెద్దమ్మ ఆలయం



వద్ద, వీధి దీపాలు పెడుతుండగా, ఈ దుర్ఘటన జరిగినట్లు గ్రామ పంచాయతీ సెక్రెటరీ రమేష్, కారోబార్ సిద్ధిరాములు తెలిపారు. తక్షణ చికిత్స నిమిత్తం కామారెడ్డి ప్రైవేట్ హాస్పిటల్ కి గ్రామపంచాయతీ సెక్రటరీ రమేష్ మరియు కారోపరి సిద్ద రాములు వెంబడే ఉండి తరలించారు. హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నట్లు, ఎలాంటి ప్రాణ హాని లేదని, కాలు చేతులు విరిగిందని, చాతి భాగంలో కాలిందని, కార్మికుని వెంటే ఉండి మెరుగైన వైద్యం అందిస్తున్నామని వారు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు.

## వ్యక్తి అదృశ్యం



గాంధారి, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి)
గాంధారి మండల కేంద్రానికి చెందిన పత్తి బాలరాజు (వయసు 40) మంగళవారం ఉదయం ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాల్లో శోధించినప్పటికీ ఆయన కనిపించకపోవడంతో గాంధారి పోలీసులకు సమాచారం అందించారు. ఈ ఘటనపై గాంధారి ఎస్.ఐ ఆంజనేయులు మాట్లాడుతూ.. ఎవరైనా పత్తి బాలరాజు గురించి సమాచారం తెలుసుకుంటే వెంటనే గాంధారి ఎస్.ఐ ఆంజనేయులు (ఫోన్: 8712686165) లేదా గాంధారి పోలీస్‌స్టేషన్ (ఫోన్: 8712666228) కు తెలియజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## నేరల్ తాండ విద్యార్థుల క్రీడా ప్రతిభ ప్రశంసనీయం

గాంధారి, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి)
గాంధారి మండలంలోని నేరల్ తాండకు చెందిన విద్యార్థులు క్రీడా రంగంలో అద్భుత ప్రతిభ కనబరుస్తున్నారు. కామారెడ్డి లో గల ఫ్రోబేల్స్ హై స్కూల్ ప్రిన్సిపల్ అర్జున్, పీటీ సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ ఎంపిక పోటీలలో ఆ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ప్రో కబడ్డీ స్థాయిలో ప్రతిభ చూపారు. వీరిలో నేరల్ తాండ ఉపసర్పంచ్ బస్సీ నర్సింగ్ చిన్న కుమారుడు బస్సీ లోకేష్ అండర్%-%14 కబడ్డీ స్టేట్ లెవెల్ కాంపిటీషన్‌కు ఎంపిక కావడం గ్రామస్థులకు గర్వకారణంగా మారింది. చదువులో క్లాస్ ర్యాంక్ సాధిస్తూ, క్రీడా రంగంలో కూడా తన ప్రతిభను నిరూపించాడు. అలాగే బిడాల ప్రేమ్ సింగ్ / రాందాస్ గారి కుమారుడు కూడా చిన్న వయసులోనే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికై ప్రతిభ చాటాడు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఇద్దరు విద్యార్థులను అభినందిస్తూ %-% “ఇంకా కష్టపడి భవిష్యత్తులో ప్రో కబడ్డీ, అంతర్జాతీయ స్థాయిలో ఆడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని” ఆశాభావం వ్యక్తం చేశారు.

## ముక్కీ పోయిన రేషన్ బియ్యం పంపిణీ

బీబీపెట్ మండల్ ప్రజా జ్యోతి అక్టోబర్ 15
బీబీపేట మండల కేంద్రంలో గల రేషన్ దుకాణం లో ప్రజలకు సరఫరా చేసే రేషన్ బియ్యం ముక్కీ పోయి పాతగా పురుగులు పట్టి ఉన్నాయని ఇట్టి బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారని ఇట్టి బియ్యాన్ని తిని లేని పోని రోగాల భారిన పడే అవకాశాలు ఉన్నాయని ఇట్టి చోద్యాన్ని అధికారులు చూసి చూడనట్టు వాలేస్తున్నారని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు జోక్యం చేసుకొని ఇలా మళ్ళీ జరగకుండా చూడాలని కోరారు.



## ఉర్దూ విభాగాధిపతిగా డా. మహ్మద్ అబ్దుల్ ఖవి

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 15 (ప్రజా జ్యోతి)
డిచ్పల్లి తెలంగాణవిశ్వ విద్యాలయంలో ఉర్దూ విభాగాధిపతిగా డా. మహ్మద్ అబ్దుల్ ఖవిని నియమిస్తూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి.యాదగిరిరావు ఆదేశాల మేరకు బుధవారం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం యాదగిరి నియామకపు ఉత్తర్వులుఅందించారు.డా.మహ్మద్ అబ్దుల్ ఖవి ఉర్దూ విభాగంలో 12 సంవత్సరాల బోధన మరియు పరిశోధన అనుభవం కలిగినాడు. డా. మహ్మద్ అబ్దుల్ ఖవి తెలంగాణవిశ్వవిద్యాలయంలో మైనారిటీ సెల్ డైరెక్టర్ గా,చైర్మన్ బోర్డు అఫ్ స్టడీస్ ఇన్ అరబిక్,చైర్మన్ బోర్డు అఫ్ స్టడీస్ ఇన్ ఉర్దూ గా,పి అర్ ఓ గా,చీఫ్ వార్డెన్ గా, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ డైరెక్టర్ గా,యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ గా అడిషనల్ కంట్రోలర్ అఫ్ ఎగ్జామినేషన్స్గా, అకాడమిక్ పదవులు సమర్థవంతంగా నిర్వహించి అధికారుల మన్ననలు పొందినారు.ఇటీవల డాక్టర్ మొహమ్మద్ అబ్దుల్ ఖవి గారికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉర్దూ అకాడమీచే పరిశోధక – విమర్శ రంగంలో లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు అందుకున్నారు.

## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి




నిజామాబాదు రూరల్: అక్టోబర్, 15 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ రూరల్ సిరికొండ మండల కేంద్రంలో గల కిడ్స్ పార్క్ స్కూల్లో అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ.. పేదరికంతో జన్మించి పట్టుదలతో తాను కోరుకున్న జీవితాన్ని సాధించి ఈ దేశానికి విజ్ఞాన పరంగా అత్యున్నత స్థానంలో నిలబెట్టిన అబ్దుల్ కలాం జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయం కావాలని కోరుకున్నారు. ఆయనను అందరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ సయ్యద్ ఆసిఫ్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాల తరలింపు

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 15 (ప్రజాజ్యోతి)
పోలీస్ బందోబస్తు మధ్య జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల తరలింపు. నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలం చీమన్ పల్లి గ్రామంలో గల జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను బుధవారం దర్పల్లికి తరలించామని ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి, ఎంఈఓ రాములు తెలిపారు. చీమన్ పల్లి గ్రామంలో గల జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను పోలీస్ బందోబస్తు మధ్య 3 వ్యానులలో ధర్పల్లికి తరలించారు. మొత్తం 357 మంది విద్యార్థినిలు ఉన్నారని అందులో ఈరోజు 150 మంది విద్యార్థులు ఉన్నారని ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి తెలిపారు. జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను ఎందుకు తరలిస్తున్నారని ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మిని చరవాణి ద్వారా నిజామాబాద్ రూరల్ ప్రజా జ్యోతి రిపోర్టర్ ప్రశ్నించగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. అకాంటేషన్ రేకుల బిల్డింగు, క్లాస్ రూమ్ డార్మెంట్ ఒక్కటే ఉండడం వల్ల, పిల్లలకు చాలా ఇబ్బంది గా ఉంది. డ్రైనేజ్ బిడి సమస్య అవుట్ లైట్ లేక చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనికి తోడు విద్యార్థినిల తల్లిదండ్రులు మా పిల్లలను, ఇక్కడే బడి ఉంటే పాఠశాలకు పంపమని, ఇక్కడికి రావడానికి బస్సు సౌకర్యాలు కానీ ఆటో సౌకర్యాలు గాని లేవని, తల్లిదండ్రులు మా పిల్లలను బడికి పంపియమని అన్నారని ప్రిన్సిపల్ తెలిపారు. ఎక్కడైనా స్కూల్ బిల్డింగులు, విద్యార్థులకు సౌకర్యంగా లేకపోతే, చేంజ్ చేసే ప్రాసెస్ ఉన్నందున ఆర్ సి ఓ సత్యనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను ధర్పల్లికి తరలించామని తెలిపారు. జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల 2017లో నిజామాబాదులో ప్రారంభించి 2018 లో రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తన స్వగ్రామమైన చీమన్ పల్లి లో ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పటివరకు చీమన్ పల్లి లోనే కొనసాగింది.




# వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించిన డిసిపి. ఏసిపి



నిజాంబాద్ రూరల్: అక్టోబర్, 15 (ప్రజాజ్యోతి)
జక్రాల్ పల్లి మండల కేంద్రంలో బుధవారం వాలీబాల్ టోర్నమెంట్ను ప్రారంభించిన డిసిపి బసవ రెడ్డి, ఏసీపీ రాజ వెంకట్ రెడ్డి , డిచ్పల్లి సిఐకే వినోద్ తో కలిసి గేమ్స్ ప్రారంభించారు. కమ్యూనిటీ కాంట్రాక్ట్ ప్రోగ్రాం లో భాగంగా యువత డ్రగ్స్ చెడు వ్యసనాలకు దూరంగా ఉండేందుకు యువత కోసం వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించామని డిసిపి, ఏసీపీ, తెలిపారు. ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ.. యువత సన్మార్గంలో నడిచినప్పుడు దేశ భవిష్యత్తు బాగుండేది నిజాంబాద్ డివిజన్ పరిధిలోని జక్రాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 16 గ్రామాల నుండి 16 టీములు ఏర్పాటు చేసి జక్రంపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాల మైదానంలో వాలీబాల్ టోర్నమెంట్ జక్రాన్ పల్లి పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. డిసిపి మాట్లాడుతూ.. సమాజంలో యువత పెద్ద ఎత్తున మత్తు పదార్థాలపై ఆకర్షణ ఆకర్షితులవుతున్నారు. ఇది ఒక ప్రమాదకరమైన మార్గం, ఒక్కసారైనా వ్యసనాల్లోకి అడుగుపెడితే జీవితాన్ని పూర్తిగా నాశనం చేసుకునే ప్రమాదం ఉంది. యువత దేశ భవిష్యత్తు మీ పైన ఉంది. మీరు ఆరోగ్యంగా ఉంటూ మంచి ఆశయాలతో పట్టుదలతో ముందుకు సాగాలని, ఇలాంటి క్రీడా కార్యక్రమాలు మీకు సానుకూలమైన దారిలో దిశా నిర్దేశం చేస్తాయి. మిమ్మల్ని వ్యసనాల నుంచి దూరంగా ఉంచి, సహజీవనాన్ని, క్రమశిక్షణ, మానవతను నేర్పుతాయి. మన బాధ్యతలు మనమే గుర్తించాలి మంచి స్నేహితులను మంచి అలవాట్లను ఎంచుకోవాలని బస్వారెడ్డి యువకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపి జి బసవ రెడ్డి, ఏసిపి రాజా వెంకటరెడ్డి, డిచ్పల్లి సీఐ కె వినోద్, ఎస్సై మాలిక్ రెహ్మాన్, పోలీస్ సిబ్బంది, క్రీడాకారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ధర్నా

ఎడపల్లి అక్టోబర్15 (ప్రజాజ్యోతి)
సహకార సంఘాలు ఐకు ఐకెపి ఆధ్వర్యంలో ప్రభుత్వము ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు పేరుకేనా, రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నిర్వహకులు కొనేది ఎప్పుడని ఎడపల్లి రైతులు ఆగ్రహించి బుధవారం బోధన్‌బి నిజామాబాద్ ప్రధాన రహదారి పై ఎడపల్లిలో రాస్తారోకో, ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తమ వరిపంటలు కోతలు కోసి ధాన్యాన్ని ఆరబెట్టి పక్షం రోజులవుతున్నప్పటికీ కొనుగోలు కేంద్రాల నిర్వహకులు తమ ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని రైతులు ఆగ్రహించారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయినందున సంబంధిత జిల్లా స్థాయి ఉన్నతాధికారులు కొనుగోలుకేంద్రాలకు తొందరగా అలాట్మెంట్ అమలుచేసి రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా చూడాలని రైతులు సంబంధిత అధికారులను హెచ్చరించారు. లేనిపక్షంలో తమ కుటుంబ సభ్యులందరం రోడ్డుపై బైఠాయించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. సమాచారం తెలుసుకున్న ఎడపల్లి ఎస్సై ముత్యాల రమ, పోలీస్ సిబ్బందితో రాస్తారోకో చేస్తున్న స్థలానికి చేరుకున్నారు. రైతన్నలను శాంతియుతంగా మెప్పించి రాస్తారోకో ను విరమించుకోవాలని తెలపడంతో రైతన్నలు శాంతించి రాస్తారోకోను విరమించుకున్నారు. ఇరువైపులా స్తంభించిపోయిన వాహనాలను ఏఎస్ఐ ఇలియాస్, పోలీస్ సిబ్బంది వాహనాలను క్రమబద్ధీకరణ చేశారు.

## రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపిక

రెంజల్, అక్టోబర్ 15 ( ప్రజాజ్యోతి) :
రెంజల్ మండలం తాడ్ బిలోలి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో పి ఈ టి కుమార్ శిక్షణలో భాగంగా నెట్ బాల్ క్రీడల ను అవలంబించుకొని బుధవారం సారంగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన క్రీడలలో తాడ్ బిలోలి విద్యార్థిని, విద్యార్థులు యు 19 నెట్ బాల్ క్రీడలలో నైపుణ్యం ప్రదర్శించి విజేతలుగా గెలుపొంది రాష్ట్రస్థాయి యు 19 నెట్ బాల్ క్రీడలకు ఎంపికైన అజయ్ కుమార్, అరవింద్, మహేష్, శృతి, అక్షయ పట్ల పిఈటియు మండల అధ్యక్షులు సోమలింగం గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్ హర్ష వ్యక్తం చేశారు. తాడ్ బిలోలి పాఠశాలకు, గ్రామానికి పేరు ప్రతిష్టలు తెచ్చిపెట్టిన విద్యార్థిని, విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పి ఈ టి కుమార్, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు అభినందించారు.

## గాలికుంటు నివారణ టీకాలు

ఎడపల్లి అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి)
జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలను వేసినట్లు మండల పశువైద్యాధికారి ప్రమోద్ కుమార్ అన్నారు. ఎడపల్లి మండల కేంద్రంలోని పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో బుధవారం జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పశు వైద్య శాఖ అధికారి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ బుధవారం నుండి నెల రోజుల పాటు మండలంలోని అన్ని గ్రామాలలో పశువులకు గాలి కుంటూ వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందన్నారు.రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ పశువులకు గాలి కుంట వ్యాధి నివారణ టీకాలు వేయించి వ్యాధి భారిన పడకుండా చూసుకోవాలన్నారు. మొదటి రోజు 450 పశువులకు టీకాలు వేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సుశాంత్, మహేందర్, పోశెట్టి, ఆసిఫ్, పశుపోషకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గాలికుంటు నివారణ టీకాలు

మోర్తాడ్ అక్టోబర్ 15(ప్రజా జ్యోతి)
పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ మోర్తాడ్ మండలంలోని గండ్లపేట గ్రామంలో ఉచిత గాలికుంటూ నివారణ టీకాలను 128 పశువులకు ఆవులు మరియు గేదెలు ఉచిత గాలికుంటు టీకాలు బుధవారం మండల ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మామిడి గంగారం మామిడి మల్లయ్య,బండి సదానందం, మామిడి రాజేశ్వర్ కంది శశికుమార్ పశుసంవర్ధక శాఖ సిబ్బంది ప్రభాకర్ జమిల్ ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాల నివారణపై అవగాహన



ఎడపల్లి అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి)
నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని ఏఆర్పి క్యాంప్ గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు విద్యుత్ ప్రమాదాల నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాల నివారణలో భాగంగా ప్రమాద భరితంగా ఉన్నటువంటి వాటిని పరిష్కరించి జీరో ఆక్సిడెంట్ లక్ష్యంలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు.

# ట్రాన్స్ఫార్మర్లు చోరీ కాకుండా చర్యలు



ఎడపల్లి అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి)
పంట పొలాల్లో, ప్రధాన రహదారుల పక్కన ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు చోరీకి గురికాకుండా ముందస్తు చర్యల్లో భాగంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లకు కరెంట్ వెల్డింగ్ పనులను చేయించినట్లు ఎడపల్లి ఎస్సై ముత్యాల రమ తెలిపారు. బోధన్ రూరల్ సిఐ విజయబాబు ఆదేశాల మేరకు ఈ పనులు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు. విద్యుత్ శాఖ ఎడపల్లి ఏఈ కిషోర్, ప్రభాకర్, స్థానిక ఎడపల్లి పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ట్రాన్స్ఫార్మర్లకు కరెంట్ వెల్డింగ్ పనులను చేపట్టినట్లు తెలిపారు. ఎడపల్లి, ఇబ్రహీంపూర్ రెవెన్యూ శివారులో, మంగళ్ పహాడ్ ఏఆర్పి క్యాంప్, మండలంలోని అన్ని గ్రామాలలో గల పంట పొలాల్లో ఉన్న ట్రాన్స్ఫార్మర్లకు కరెంట్ వెల్డింగ్ పనులను చేయిస్తున్నట్లు, ఎస్సై ముత్యాల రమతోపాటు విద్యుత్ శాఖ ఏఈ కిషోర్, ప్రభాకర్, తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎడపల్లి ఎఎస్ఐ ఈలియాస్, పోలీస్ సిబ్బంది లాల్జీ తదితరులు ఉన్నారు.